క్లుప్తంగా

కూర్మనాథుని సన్నిధిలో తిరుపాల్‌రెడ్డి


ఆలయ చరిత్ర వివరిస్తున్న అర్చకులు

గార: విష్ణుక్షేత్రం శ్రీకూర్మంలోని కూర్మనాథున్ని వ్యవసాయశాఖ సలహాదారు విరంగరెడ్డి తిరుపాల్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. మూలవిరాట్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకులు చామర్తి సీతారామన్న సింహాచార్యులు క్షేత్ర మహాత్యాన్ని వివరించారు. కార్యక్రమంలో డోల జగన్, అగ్రిమిషన్ మెంబర్, ఎంపీపీ గొండు రఘురామ్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, కొయ్యాన నాగభూషణం, శిమ్మ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యున్ని దర్శించుకున్న భూహక్కు ప్రత్యేక అధికారి


సుబ్బారావుకు జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని జగనన్న భూహక్కు–భూరక్ష ప్రత్యేకాధికారి (ఐఏఎస్) బి.సుబ్బారావు కుటుంబసమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో వి.హరిసూర్యప్రకాష్ గౌరవంగా స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో గోత్రనామాలతో పూజలు జరిపించి వేదాశీర్వచనాన్ని అందజేశారు. ఆలయ భూముల వివరాలపై కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో రెవెన్యూ, సర్వే అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రం పరిశీలన

జి.సిగడాం: మండలంలోని వాండ్రంగిలో నిర్మిస్తున్న ఎస్‌డబ్ల్యూపీసీ (చెత్త నుంచి సంపద తయారీ) కేంద్రాన్ని శుక్రవారం మండల పంచాయతీ అధికారి ఎస్.శ్రీనివాసరావు, సర్పంచ్ సాకేటి నాగరాజు పరిశీలించారు. కేంద్రం పనులు పూర్తయినందున వాడకంలోకి తీసుకురావాలన్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా కేంద్రాలు వినియోగంలో ఉన్నాయన్నారు. గ్రామంలో సేకరించిన చెత్తను ఇక్కడికి తీసుకువచ్చి ఎరువులుగా తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వడగా గౌరీశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

సెల్ టవర్ వద్దని వినతి

రణస్థలం: జనావాసాల మధ్య సెల్‌టవర్ నిర్మాణం చేపట్టవద్దని రణస్థలం రామతీర్థాలు కాలనీవాసులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రణస్థలం హైస్కూల్ ఎదురుగా ఉన్న నారాయణశెట్టి శ్రీనివాసరావు ఇంటిపై సెల్ టవర్ నిర్మాణం పూర్తిగా నిలుపుదల చేసేలా చర్యలు చేపట్టాలని విన్నవించారు. కార్యక్రమంలో కాయితి రమణ, వద్ది రమణ తదితరులు పాల్గొన్నారు.

సువ్వారి అచ్చెన్నాయుడు ఆత్మకథ ఆవిష్కరణ


ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం న్యూకాలనీ: ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన సువ్వారి అచ్చెన్నాయుడు ఎంతో మందికి ఆదర్శప్రాయులని వక్తలు కొనియాడారు. డీసీసీబీ కాలనీ సమీపంలోని సానావీధిలో నవయుగ పాఠశాల ప్రాంగణంలో శుక్రవా సువ్వారి అచ్చెన్నాయుడు 94వ పుట్టిన రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు ఆత్మకథను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సువ్వారి వెంకటచలపతి రావు, సునీత, ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు కొప్పల భానుమూర్తి, పాండురంగారావు, మజ్జి మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


సీసీ రోడ్డు నిర్మిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని ఎల్‌బీఎస్ కాలనీలో శుక్రవారం సచివాలయం సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి ద్వారపు అజిత్‌కుమార్ మాట్లాడుతూ స్థానికుల ఇబ్బందులను మంత్రి ధర్మాన ప్రసాదరావు, మున్సిపల్ కమిషనర్ ఓబులేసు దృష్టికి తీసుకువెళ్లగా రోడ్డు నిర్మాణానికి రూ.9.8 లక్షల నిధులు మంజూరు చేశారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్, ఎల్‌బీఎస్ కాలనీ కార్యదర్శి కాశిన ప్రసాద్, ఇమ్యూనిటీస్ సెక్రటరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ పాలే అమృతం

శ్రీకాకుళం అర్బన్:

తల్లిపాలే బిడ్డకు అమృతమని వైద్యాధికారి బి.నమ్రతాప్రియ అన్నారు. 'ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు' సందర్భంగా రోటరీ క్లబ్ శ్రీకాకుళం, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఇందిరానగర్ కాలనీలోని చాపురం–2 సచివాలయం ఆవరణలో బాలింతలకు వైద్య పరీక్షలు, పౌష్టికాహార పంపిణీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆరు నెలలు పాటు తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. దీనివల్ల సమతుల పోషకాహారం అందుతుందన్నారు. రోగనిరోధక వ్యవస్థ మెరుగై సులువుగా జీర్ణమవుతుందన్నారు. శిశువుకు ప్రాణాంతక వ్యాధులు సోకవన్నారు. తల్లిపాలు సమృద్ధిగా ఉండాలంటే తప్పనిసరిగా ఐరన్, కాల్షియం మాత్రలు తీసుకుంటూ పౌష్టికాహారం భుజించాలన్నారు. అనంతరం రోటరీ క్లబ్ శ్రీకాకుళం సౌజన్యంతో 20 మంది బాలింతలకు పౌష్టికాహార కిట్లను రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లి ఆశా దీపిక, క్లబ్ కార్యదర్శి అన్నెపు అనంతరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ జిల్లా సెక్రటరీ డి.శివశంకర్, మెంబర్‌షిప్ డెవలప్‌మెంట్ చైర్ బి. శ్రీనివాస, ఆప్తాలమిక్ అధికారి ఎంఆర్‌కే దాస్, ఎమ్ఎల్‌హెచ్‌పి కె.సంధ్య, ఆరోగ్య పర్యవేక్షకులు బి.లక్ష్మి, ఆరోగ్య కార్యకర్త కె.రత్నాలమ్మ, ఆశా కార్యకర్త ఎం.శశివదన, పట్టణ ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమని శ్రీకాకుళం అర్బన్ ఐసీడీఎస్ సీడీపీవో శోభారాణి అన్నారు. శ్రీకాకుళం జెమ్స్ అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గూనపాలెం సెక్టార్ అంగన్వాడీ సెంటర్‌లో జెమ్స్ నర్సింగ్ విద్యార్థులు నేతృత్వంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకతను గర్భిణులకు, బాలింతలకు వివరించారు. కార్యక్రమంలో గూనపాలెం అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ బి.యోగేశ్వరి, అంగన్‌వాడీలు ఎంఎస్‌కే శ్వేతా హరిణి, జెమ్స్ కళాశాల నర్సింగ్ లెక్చరర్స్ సుమలత, హిమబిందు, అంగన్‌వాడీ కార్యకర్తలు భారతి, అరుణకుమారి, లత, యూహెచ్.టి.సి సిబ్బంది పాల్గొన్నారు.


శ్రీకాకుళం అర్బన్: తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తున్న శోభారాణి

జి.సిగడాం: పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి మురిపాలు పెట్టాలని వక్తలు సూచించారు. జాడ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న పలు వస్తువులతో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోక మహేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పెద్ది శ్రీనివాసరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పోతిరెడ్డి సంధ్యారాణి, కేత రాజ్యలక్ష్మి, ముద్దాడ గంగ, వై.గురమ్మ, రాజాన విజయలక్ష్మి, ఎంఎల్ఎస్ కావ్య, ఆశా కార్యకర్తలు పి.గీత, జె.నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: బాలింతలు తల్లి పాల ప్రాధాన్యతను గుర్తించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కూన అరుణకుమారి అన్నారు. పొన్నాడ పంచాయతీ పరిధిలోని పొన్నాడ, వెంకన్నగారిపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం తల్లి పాల వారోత్సవాల నిర్వహించారు. అనంతరం టి.హెచ్.ఆర్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తల్లి పాలు అందిస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కల్యాణి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

లావేరు: వైఎస్సార్ సంపూర్ణ పోషణతో ఆరోగ్యం మెరుగవుతుందని పెదలింగాలవలస పంచాయతీ సర్పంచ్ లుకలాపు యశోద, పంచాయతీ కార్యదర్శి ఎం.రమణ అన్నారు. పంచాయతీలో శుక్రవారం గర్భిణులు, బాలింతల ఇళ్లకు వెళ్లి వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యర్తలు విజయకుమారి, నాగమణి, కుమారి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో తల్లిపాల వారోత్సవాలు


శ్రీకాకుళం అర్బన్: చిన్నారులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ


లావేరు: పెదలింగాలవలసలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ


జి.సిగడాం: జాడలో పౌష్టికాహార ప్రదర్శన

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎచ్చెర్ల మండలం తోటపాలెం గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని వివరించారు. రేషన్ కార్డుల వారీగా ప్రభుత్వ పథకాలు వర్తించిన వారికి బ్రోచర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సాంకేతిక సమస్యలు, ఇతర చిన్న కారణాల వల్ల ప్రభుత్వ పథకాలు అందని వారి సమస్యలు జగనన్న సురక్షలో పరిష్కరించామని తెలిపారు. ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు సంతోషం, ఆనందంగా ఉన్నారని, రానున్నది మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా నవరత్నాలు అమలు చేస్తున్నామన్నారు. నాలుగేళ్ల ప్రభుత్వ పాలనలో కులం, మతం, వర్గం, రాజకీయం, పార్టీ చూడకుండా ప్రభుత్వ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. పేద కుటుంబాల మహిళల పేరిట ఇళ్లు మంజూరు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, జేసీఎస్ ఇన్‌చార్జి మూగి శ్రీరాములు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు కళ్లేపల్లి తిరుపతిరావు, నక్క కృష్ణమూర్తి, స్థానిక నాయకులు మంత్రి మోహన్‌రావు, కిశోర్, గొర్లె సూర్యనారాయణ, నక్క శ్రీనివాసరావు, కళ్లేపల్లి మధుబాబు, హౌసింగ్ ఏఈ ఉరిటి రాజేంద్రప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దివ్య, వ్యవసాయాధికారి సురేష్, పీఆర్ ఏఈ సూర్యచంద్ర, వెలుగు ఏపీవో రామ్మూర్తి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శోభాదేవి, నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

కలెక్టరేట్ వద్ద ఎస్టీయూ నిరసన

శ్రీకాకుళం పాతబస్టాండ్: బదిలీ, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల జూన్, జూలై నెలల జీతాలు తక్షణమే మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఎస్టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన డీటీఓ కోడ్‌లను డైరెక్టరేట్ ఆఫ్ ట్రెజరీ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించాలన్నారు. జూన్, జూలై నెలల జీతాలను క్లెయిమ్ చేయడానికి రాష్ట్రంలోని అన్ని డీటీఓలు, ఎస్టీవోలు సవరించిన క్యాడర్ లిస్టును పంపిణీ చేయాలన్నారు.నిరసన కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు ఎం.సన్యాసిరావు, చింతల రామారావు, శ్రీధర్, గడ్డిన్నాయుడు, గురు శ్రీనివాసరావు, రామకృష్ణ, వసంతకుమారి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఏపీటీఎఫ్ నాయకులు

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రభుత్వం జరిపిన ఉపాధ్యాయ బదిలీల్లో రీఅపోర్షన్ పోస్టులలో జాయిన్ అయిన ఉపాధ్యాయుల జీతాలు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని త్వరితగతిన విడుదల చేసి న్యాయం జరిగేలా చూడాలని ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. జిల్లాకు విద్యాశాఖ అధికారిని నియమించాలని విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మజ్జి మదన్మోహన్, జిల్లా కార్యదర్శులు దాసరి రామ్మోహన్‌రావు, వెంకుమహంతి నవీన్‌కుమార్, గార మండల ఏపీటీఎఫ్ అధ్యక్షుడు చిట్టి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.


మంత్రి బొత్సకు వినతిపత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ జిల్లా ప్రతినిధులు

11న గడపగడప విజయోత్సవ సభ

రణస్థలం: గడపగడపకు–మన ప్రభుత్వం ముగింపు సభను విజయవంతం చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న రణస్థలం మండల కేంద్రంలోని సూర్య పబ్లిక్ స్కూల్ పక్కన భారీ బహిరంగ స్థలంలో ముగింపు సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. లావేరు, రణస్థలం, ఎచ్చెర్ల, జి.సిగడాం నాలుగు మండలాల నుంచి ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. సమావేశంలో నాలుగు మండలాల నాయకులు లంకలపల్లి ప్రసాద్, మొదలవలస చిరంజీవి, మీసాల వెంకటరమణ, మీసాల సీతంనాయుడు, కాయల రమణ, మురళీధర్ బాబా, మహంతి పెదరామినాయుడు, దన్నాన రాజీనాయుడు, చిల్ల వెంకటరెడ్డి, మీసాల శ్రీనివాసరావు, మూగి శ్రీరాములు, డోల వెంకటరమణ, లుకలాపు శ్రీనివాసరావు, తోలేటి వెంకటరావు, అలుపన నారాయణరెడ్డి, బెండు రామారావు, రాయపురెడ్డి భుజంగరావు పాల్గొన్నారు.


పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

పుట్టిన రోజున మొక్కలు నాటిన విద్యార్థులు


మొక్కలతో విద్యార్థులు

రణస్థలం: విద్యార్థులు పుట్టిన రోజు నాడు మొక్కలు నాటడం అభినందనీయమని మరువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామరావు అన్నారు. మరువాడ హైస్కూల్లో ఆగస్టు 4న పుట్టిన రోజు జరుపుకున్న బి.అభిషేక్, వి.దుర్గాప్రసాద్, ఎల్.చందు, ఎల్.కల్పన, జి.లహరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పుట్టిన రోజు పేరుతో దుబారా ఖర్చులు మానుకొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షించడం చక్కటి ఆలోచన అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.చిన్నికృష్ణంనాయుడు, జె.నాగేశ్వరరావు, బి.గౌరీ హరినాథరావు, ఆర్.భాస్కరరావు పాల్గొన్నారు.

లావేరు పాఠశాలలో వైద్య శిబిరం

లావేరు : లావేరు ప్రభుత్వ పాఠశాలలో స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎం విద్యార్థులకు హెచ్‌బీ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.హేమ, ఉపాధ్యాయులు రమణమూర్తి, సచివాలయం ఏఎన్‌ఎం వేదవల్లి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యసనాలతో జీవితం నాశనం

లావేరు: చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని లావేరు పోలీస్‌స్టేషన్ ఏఎస్‌ఐ బి.వి.కె.ప్రసాద్, కొత్తకుంకాం హైస్కూల్ హెచ్‌ఎం దివాకర్ పాత్రో అన్నారు. కొత్తకుంకాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా పోలీస్‌శాఖ, సబ్ డివిజన్ ఆధ్వర్యంలో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. హక్కులు–చట్టాలు, ప్రేమ–ఆకర్షణ, మాదక ద్రవ్యాలు–మత్తు పానీయాలు తదితర అంశాలను వివరించారు. ఎలాంటి సమస్యలు వచ్చినా 1098, 100, 112 టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేయాలన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వ్యసనాలతో జీవితం నాశనమవుతుందన్నారు. కార్యక్రమంలో కొత్తకుంకాం సచివాలయం ఎంఎస్‌కే నళిని, పీసీ సంతోషి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఇంకుడు గుంతలకు ప్రాధాన్యమివ్వాలి

ఎచ్చెర్ల: జగనన్న కాలనీల్లో ఇంకుడుగుంతల నిర్మాణాలకు ప్రాధాన్యమివ్వాలని హౌసింగ్ డీఈ కె.అప్పారావు సూచించారు. శుక్రవారం ఎచ్చెర్లలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్లతో పాటు ఇంకుడు గుంతలూ చాలా అవసరమన్నారు. ఇందుకు రూ.6 వేలు చొప్పున బిల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాజేంద్రప్రసాద్, ఉపాధి ఏపీవో శోభాదేవి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న హౌసింగ్ డీఈ అప్పారావు

సేవలతోనే గుర్తింపు


విశ్రాంత హోంగార్డుకు వీడ్కోలు పలుకుతున్న ఎస్పీ జి.ఆర్.రాధిక

శ్రీకాకుళం క్రైమ్ : సుదీర్ఘకాలం నిబద్ధతతో పనిచేయడం అభినందనీయమని ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన విశ్రాంత హోంగార్డు సీహెచ్ జగదీశ్వరరావును జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శుక్రవారం సత్కరించి జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందించారు. తక్షణ సాయం కింద రూ. 5 వేల చెక్కును అందజేశారు. అదే విధంగా, ఇటీవల హోంగార్డు ఎస్.వి.తారకేశ్వరరావు అనారోగ్యంతో మరణించడంతో ఆయన సతీమణికి జిల్లా హోంగార్డుల ఒక్కరోజు వేతనం రూ.4.25 లక్షల నగదు చెక్కును ఎస్పీ అందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు టి.పి.విఠలేశ్వరరావు, జె.తిప్పేస్వామి, ఏవో గోపినాథ్, ఆర్ఐలు బి.ప్రదీప్, హోంగార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


తారకేశ్వరరావు కుటుంబానికి చెక్ అందజేస్తున్న దృశ్యం

మణిపూర్ నిందితులను శిక్షించాలి


రణస్థలం: మాట్లాడుతున్న సంఘ సభ్యులు

రణస్థలం: మణిపూర్‌లో శాంతి భద్రతలు కలిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకుని నిందితులను కఠినంగా శిక్షించాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘ ప్రధాన కార్యదర్శి యజ్జల సోములు, కోశాధికారి బవిరి ప్రదీప్ డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనకు నిరసనగా రణస్థలంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ఆర్ఐ శ్రీదేవికు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ సీఎంను తొలగించి.. రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. అక్కడ క్రైస్తవులకు న్యాయం జరిగేలా కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ఖాన్‌సాయిబ్, రూబెన్ పాస్టర్, భోగినాయుడు, షేక్ సైదాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సీనియర్ సెనేటర్‌గా 'నటుకుల'

శ్రీకాకుళం అర్బన్: ఉత్తమ సీనియర్ సెనేటర్‌గా శ్రీకాకుళం నగరానికి చెందిన నటుకుల మోహన్‌కు పురస్కారం లభించింది. జేసీస్ సంస్థ ద్వారా మూడు దశాబ్దాలుగా ఉత్తమ సేవలందిస్తూ సెనేటర్‌గా నిరంతరం సంస్థ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు మోహన్‌కు ఉత్తమ సీనియర్ సెనేటర్ అవార్డు దక్కింది. గోవాలో జరిగిన కార్యక్రమంలో జేసీఐ జాతీయ అధ్యక్షులు కార్తికేయన్, సెనేట్ చైర్మన్ అన్షుషరాఫ్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.


పురస్కారం అందుకుంటున్న మోహన్

రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధం

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని వంశధారనగర్ కాలనీలో ముక్కళ్ల స్రవంతికి చెందిన స్కూటీ, లక్ష్మణ్‌కు చెందిన ఎలక్ట్రిక్ బైకులను శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి ధ్వంసం చేశారు. స్రవంతి ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్ఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.